జగన్ సీఎం అయితేనే భీమిలికి మహర్దశ

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


మూలకుద్దులో ఫ్యాన్ గుర్తుకే ఓటు అంటున్న స్థానికులు


కేటినోపేటలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతి ఇస్తున్న మహిళలు


బ్యాంకు కాలనీలో వైఎస్సార్‌సీపీకి జేజేలు పలుకుతున్న మహిళలు

తగరపువలస: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి అయితేనే భీమిలికి మహర్దశ పడుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం భీమిలి మండలం రేఖవానిపాలెం, మూలకుద్దు పంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌తోనే విశాఖ పరిపాలన రాజధాని అవుతుందన్నారు. ఈ రెండు పంచాయతీల పరిధిలోని సచివాలయం ద్వారా రూ.36 కోట్ల సంక్షేమ పథకాలు అందించామన్నారు. మూలకుద్దుకు రూ.1.20 కోట్లతో తాగునీరు అందించామన్నారు. ఈ గ్రామాల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం జరగనున్నందున భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు. అయిదేళ్ల పత్తా లేకుండా పోయిన చంద్రబాబు, టీడీపీ నాయకులు ఓట్ల కోసం మళ్లీ జనం మధ్యకు వస్తున్నారన్నారు. పొరపాటున చంద్రబాబు గెలిస్తే రాజధాని అమరావతికి తరలిస్తారన్నారు. చంద్రబాబు, టీడీపీ నాయకుల కల్లబల్లి మాటలు పట్టించుకోద్దన్నారు. మహిళలకు కిలో బంగారం, పురుషులకు బెంజికార్లు ఇస్తామంటారన్నారన్నారు.

కష్టమైనా, సుఖమైనా భీమిలి ప్రజలతోనే..

ఎమ్మెల్యేగా, మంత్రిగా ఒక్కో పంచాయతీలో 16 సార్లు పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని ముత్తంశెట్టి అన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించిన భీమిలి ప్రజలతోనే కష్టమైనా, సుఖమైనా పాలుపంచుకుంటానన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ వేస్ట్ అన్న చంద్రబాబు యూటర్న్ తీసుకుని కొనసాగిస్తామంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేయని టీడీపీ వారికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మనసున్న వ్యక్తి సీఎం జగన్ అన్నారు.

అడుగడుగునా జన నీరాజనం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు. కేటినోపేటలో జనం పువ్వులు, బాణసంచా, తీన్‌మార్‌లతో ఘన స్వాగతం పలికారు. తాతాజీ నగర్, బ్యాంకు కాలనీ, ఎస్సీ కాలనీ, మూలకుద్దు గ్రామాల్లో మహిళలు సాదరంగా స్వాగతించారు. బ్యాంకు కాలనీ, మూలకుద్దు గ్రామాల్లోని సభల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో వ్యవసాయశాఖ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, యూత్ అధ్యక్షుడు చిల్ల హరి, మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు సమ్మిడి శ్రీనివాసరావు, కొయ్య రామకృష్ణారెడ్డి, కొల్లి కోటిరెడ్డి, చెల్లూరి నగేష్, జిల్లా కార్యదర్శులు జీరు వెంకటరెడ్డి, మద్దిల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వలస పక్షులకు ఓటు వేయొద్దు..

కొమ్మాది : ఎన్నికల నేపథ్యంలో భీమిలి నియోజకవర్గానికి వలస పక్షులు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వస్తున్నాయని, అలాంటి వారిని నమ్మి ఓటు వేయొద్దని ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు గుడ్లవానిపాలెం, సాగర్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అయితే ఎన్ని పార్టీలు ఏకమైనా అంతిమ విజయం వైఎస్సార్‌సీపీదే అన్నారు. సంక్షేమ పథకాలే మరల జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సిలక్ష్మీ, ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకులు నొడగల రాంబాబు, అల్లాడ ఉమామహేశ్వరరావు, దువ్విూసు, మాదు చంటి, చిల్లా శ్రీనివాసరెడ్డి, వంకాయల మారుతీ ప్రసాద్, ముదుండి రాజేశ్వరి, ఇల్లాపు వెంకట్రావు, అప్పన్న, అప్పలరాజు, చెన్నా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'పార్టీలు మారే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు'

తగరపువలస : ప్రయోజనాలు ఆశించి పార్టీలు మారే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని వైఎస్సార్‌సీపీ భీమిలి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్నారు. శుక్రవారం భీమిలిలోని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో వీరు మాట్లాడారు. ప్రస్తుతం గంటా శ్రీనివాసరావు పంచన చేరుతున్న వారంతా భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు సహా 2019 ఎన్నికల సమయంలో టీడీపీలోనే ఉన్నారన్నారు. అప్పట్లో వాళ్లు లేకపోయినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భీమిలిలో వైఎస్సార్‌సీపీ పతాకం రెపరెపలాడిందన్నారు. తర్వాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూరుశాతం స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలుచుకుందన్నారు. వైఎస్సార్‌సీపీలో పదవులు అనుభవించడానికి, టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఉపాధి హామీ పనులలో అవకతవకలు కప్పిపుచ్చుకోవడానికి 2019 ఎన్నికల తర్వాత వీరంతా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును శరణు కోరారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, జిల్లా కార్యదర్శి మద్దిల వెంకటరమణ, సర్పంచ్ చెల్లూరి పైడప్పుడు, మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకాలపై కేసు నమోదు

పద్మనాభం : మండలంలోని బి.ఆర్.తాళ్లవలస పంచాయతీ బొత్సపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక మహిళపై కేసు నమోదు చేసి ఆమె వద్ద నుంచి ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. బొత్సపేట గ్రామానికి చెందిన బొత్స కృష్ణవేణి మద్యం అమ్ముతున్నట్టు అందిన సమాచారం మేరకు దాడి చేసి ఆమె నుంచి ఆరు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ


శ్రీవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న అర్చకులు

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించేందుకు శేషవస్త్రాన్ని, అభిషేక సామగ్రిని ప్రదక్షిణగా మంగళవాయిద్యాల నడుమ తీసుకుని వెళ్లారు. స్వామికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం

పద్మనాభం : పద్మనాభం జంక్షన్ సమీపంలోని మామిడి తోటలో శనివారం వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం జరుగుతుందని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు తెలిపారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి పార్టీ శ్రేణులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

తెలుగు తమ్ముళ్లకు ఝలక్

కొమ్మాది : భీమిలి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా గంటా శ్రీనివాస్‌ను ప్రకటించిన నేపథ్యంలో జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్‌లో ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులకు స్థానిక టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వారి కోసం సుమారు 3 గంటల పాటు వేచి చూసినప్పటికీ జనసేన, బీజేపీ నాయకులు ఒక్కరు కూడా హాజరు కాలేదు. దీంతో ఖంగు తిన్న టీడీపీ నాయకులు చేసేది లేక ఓ పది మందితో కార్యక్రమాన్ని తుస్సుమనిపించారు.

నేడు రెండు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం

పద్మనాభం : మండలంలోని రెండు పంచాయతీల్లో శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు తెలిపారు. నేరేళ్లవలస, చిన్నాపురం పంచాయతీల్లో ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న ఈ ప్రచారానికి పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

నేటి నుంచి పైడితల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

తగరపువలస: భీమిలి మండలం శింగనబంద గ్రామదేవత పైడితల్లమ్మ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయి. సోమవారం అన్నసమారాధనతో ఈ కార్యక్రమాలు ముగియనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మహిళ అదృశ్యం

పద్మనాభం : మండలంలోని విలాస్కాన్‌పాలెంలో ఇటుక బట్టీల్లో ఒక మహిళ అదృశ్యమైనట్టు పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఈ గ్రామంలోని మణికంఠస్వామి ఇటుక బట్టీలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం పని చేస్తోంది. ఈ కుటుంబంలోని ముళ్ల పరిద (24) మానసిక పరిస్థితి బాగు లేనందున ఈ నెల 28న ఇటుక బట్టీ నుంచి వెళ్లిపోయింది. చుట్టు పక్కల ప్రాంతాల్లో వెదికినా కనిపించక పోవడంతో పరిద తండ్రి ముళ్ల సిరిజిల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ముత్తంశెట్టి

తగరపువలస: భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీకి చెందిన వివిధ పార్టీల నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బంకపల్లి కొండ, గంధవరపు పైడిరాజు, రేఖ సూరప్పన్న, ధార భాస్కరరావు, రేఖ ప్రసాద్, ఎద్దు నరేంద్ర, గుర్ల ఈశ్వరరావు, తాటిపూడి తోటారావు, బంకపల్లి చిన్న, గుర్ల సాయి తదితరులు తమ అనుచరులతో పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిపాలన దక్షతకు ముగ్ధులై పార్టీలో చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో దాట్ల పెదబాబు, దంతులూరి వాసురాజు, బోని బంగారునాయుడు, గాడు శ్రీను తదితరులు ఉన్నారు.

అభ్యంతరకరంగా పైప్‌లైన్ నిర్మాణం


సంగివలస-వలందపేట బంజరు భూముల్లో నిర్మిస్తున్న పైప్‌లైన్

తగరపువలస : సంగివలస శశి విద్యా సంస్థల యాజమాన్యం శుక్రవారం జీవీఎంసీ భీమిలి జోన్ సంగివలస, భీమిలి మండలంలోని వలందపేట ప్రభుత్వ భూముల్లో భారీ పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జాతీయ రహదారిని ఆనుకుని విద్యా సంస్థల నుంచి డ్రైనేజీ నీటిని బయటికి పంపించడానికి జీవీఎంసీ అనుమతి లేకుండా బంజరు భూముల మీదుగా తీసుకు వచ్చి గోస్తనీ నది గెడ్డను కలుషితం చేయడాన్ని ఇక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. దీని వలన వ్యవసాయం పాడవడమే కాకుండా గెడ్డలో దుస్తులు శుభ్రం చేసుకునేందుకు రజకులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పైపులైన్ నిర్మాణాన్ని మొదటి నుంచి సంగివలస, వలందపేట గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నా ఇక్కడి టీడీపీ నాయకులు శశి విద్యా సంస్థల యాజమాన్యంతో కుమ్మక్కై బంజరు భూముల నుంచి పైప్‌లైన్ వేయించేందుకు ప్యాకేజీ మాట్లాడుకున్నారు. ఈ విషయం తెలిసినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ రెవెన్యూ సిబ్బంది బిజీగా ఉండటంతో ఈ పైప్‌లైన్ నిర్మిస్తున్నారని, దీనిని అధికారులు అడ్డుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఆపస్ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్

పద్మనాభం: సీపీఎస్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ కోరారు. పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థికపరమైన అంశాలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులపై పెట్టిన సీపీఎస్ కేసులను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు కాళ్ల గోపీనాథ్, కార్యదర్శి శ్రీరామ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి పి.త్రినాథమూర్తి, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ


టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో దివీస్ అధికారులు

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబరేటరీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 90 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వీరిలో మండలంలోని పెదనాగమయ్యపాలెం, చిప్పాడ, అన్నవరం, మూలకుద్దు పంచాయతీలకు చెందిన మహిళలున్నారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు మాట్లాడుతూ ఆసక్తి కలిగిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, కె.నరసింహ, పి.శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు రాము మృతి


నమ్మి రాము (ఫైల్)

తగరపువలస: వైఎస్సార్‌సీపీ భీమిలి మున్సిపాల్టీ 6వ వార్డు(ప్రస్తుతం జీవీఎంసీ 1వ వార్డు) అధ్యక్షుడు నమ్మి రాము గురువారం రాత్రి కొత్తపేటలో మృతి చెందారు. ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేసి విరమణ పొందిన రాము సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు. ఈయన మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు.

తూనిక యంత్రాల పరిశీలన

సీతంపేట: నరసింహనగర్ రైతుబజార్‌లో శుక్రవారం ఉదయం తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వి.రామారావు అధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. కాటాలకు సీళ్లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆరు కాటాలకు సీళ్లు లేనట్టు గుర్తించి వాటికి సీళ్లు వేశారు. వినియోజదారులకు తూకంలో తేడా ఉన్నట్టు అనుమానాలు ఉంటే ధర్మకాటాలో తూకం వేసి సరి చూసుకోవాలని తెలిపారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసిన కూరగాయలు ధర్మకాటాలో తూకం వేసి చూసుకున్నారు. రైతుబజార్ ఈవో చినబాబు, సహాయకుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం


బర్లపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు రాంబాబు, లక్ష్మణరావు


మధురవాడ అప్ బ్రిడ్జి వద్ద ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


నగరంపాలెం రోడ్డులోని ఓ దుకాణం వద్ద ఓటు అభ్యర్థిస్తున్న పోతిన తదితరులు


రాయప్పాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న 2వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆరో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీ బర్లపేటలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా పాండ్రంగిలోని జట్లమ్మ ఆలయాన్ని ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు అముజూరి అప్పారావు, పల్లి మహేష్, కొత్తపల్లి సత్యనారాయణ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం బర్లపేటలో ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు.

కరపత్రాలతో విస్తృత ప్రచారం..

మధురవాడ : శుక్రవారం మధురవాడ కృష్ణానగర్, ఆదిత్యనగర్, నగరంపాలెం రోడ్డు, మధురవాడ అప్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి బలపరిచిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బొత్స ఝాన్సీలక్ష్మిలను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, జగ్గుపిల్లి నగేష్, చేకూరి రజని, పీవీజీ అప్పారావు, బెల్లాపు పాపారావు, తమ్మినేని వరలక్ష్మి, పసుపులేటి గోపీనాథ్, సుబ్బు, డాక్టర్ గొర్లు సూర్యనారాయణ, సింహాచలం, కప్పల శ్రీనివాసరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

2వ వార్డు పరిధిలో..

తగరపువలస: భీమిలి జోన్ 2వ వార్డు రాయప్పాలెం, బ్యాంకు కాలనీ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జీవీఎంసీ 6వ వార్డు పరిధిలో..

పీఎం పాలెం : జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోగల పీఎం పాలెం, ఎన్‌జీఓస్ కాలనీ, తులసీనగర్, ముస్లిం కాలనీ, అశోక్ నగర్‌లలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలు కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అనుకూలంగా స్పందించారు. తమకు రూ.లక్షలు విలువ చేసే ఇంటి స్థలాలు మంజూరు చేసిన జగనన్ననే మరలా సీఎం చేయడానికి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బొత్స ఝాన్సీని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎస్సీ ఇన్‌చార్జి గాదె రోశిరెడ్డి, పార్టీ 6వ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, స్థానిక నాయకులు పోతిన సూరిబాబు, యల్లాజీ, వీవీ నరసింహారావు, సియ్యాద్రి కనకరాజు, జామి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

కేవీల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

తాటిచెట్లపాలెం: కేంద్రీయ విద్యాలయాల్లో బాలవాటిక, మొదటి తరగతి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు వాల్తేర్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కమల్‌జీత్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలవాటిక, మొదటి తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో వచ్చేనెల 1 నుంచి 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల మొదటి జాబితా ఏప్రిల్ 19న, మిగిలి ఉంటే రెండో జాబితా 29న, ఇంకా సీట్లు మిగిలి ఉంటే మే 8న ప్రకటిస్తామని తెలిపారు. 2 నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి ఆఫ్‌లైన్‌లో వచ్చేనెల ఒకటి నుంచి 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. తుది జాబితా 15న ప్రకటించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వెబ్‌సైట్ http:// kvsanghatan. nic. in/ admission/ లో చూడాలని కోరారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు


మసీద్‌లో నమాజ్ ఆచరిస్తున్న ముస్లింలు

మద్దిపాలెం: మాధవధారకు చెందిన విటెక్ వాటర్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 53వ వార్డు జాకీర్ హుస్సేన్‌నగర్ మస్జీద్-ఏ-అల్ ఖదీర్ ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలతోపాటు ముస్లిం మహిళలకు వివిధ రకాల ఆహార పదార్థాలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా తయారు చేసిన పానీయాన్ని ముస్లింలకు అందజేశారు. కార్యక్రమాన్ని సంస్థ అధినేత షేక్ మదీనా వలీ పర్యవేక్షించారు.

జుమ్మా నమాజ్ ఆచరించిన ముస్లింలు

రంజాన్ దీక్షలను పురస్కరించుకుని మూడో శుక్రవారం ముస్లింలు పెద్ద ఎత్తున ప్రార్థనలు చేశారు. 53వ వార్డు జాకీర్ హుస్సేన్‌నగర్ మస్జీద్-ఏ-అల్ ఖదీర్ వద్ద ఆయా పరిసర ప్రాంతంలో ఉన్న ముస్లింలు జుమ్మా నమాజ్‌ను ఆచరించారు. హాఫీజ్(మత గురువు) ఖురాన్, తక్రీర్ పఠించి ఖురాన్‌లోని సూక్తులను వివరించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే


రోమన్ క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీస్తు శిలువ ప్రదర్శన

భీమునిపట్నం : గుడ్ ఫ్రైడే సందర్భంగా ఇక్కడి రోమన్ క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ఏసును శిలువ వేసిన ఉదంతాన్ని ప్రదర్శించారు. పెద్దబజారు, మెయిన్‌రోడ్డు, చిన్నబజారు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఇందులో చర్చి ఫాదర్ రెవరెండ్ అల్ఫోన్స్, రెవరెండ్ ఫాదర్ పరంజ్యోతి, సెయింట్ హోం ప్రతినిధులు పాల్గొన్నారు.